**నీలగిరి ఎక్స్‌ప్రెస్**

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 117 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 26-7-2025 పేజిలు -8 | వెల: రూ. 5.00


### నీలగిరి నిత్యపద్యం


**ఆటవెలది**

కాశి పయనమన్న కాటికే మేమంటు
వెళ్ళిరంట నాడు వేదనగను
వేలజనులు నేడు వేడుకగను కదలి
వారనాసికేగె వాంచితముగ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి


### విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

## మాల్దీవులకు భారత్ అండ

- రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తాం
- ప్రధాని మోడీ వెల్లడి

**న్యూఢిల్లీ**

భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన పొరుగు దేశంగా ఆ దేశానికి ప్రముఖ స్థానం ఉందని, ఆ దేశాన్ఇన అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రకటించారు. లైన్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తామన్నారు. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుతో భేటీ- అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వాణిజ్య, రక్షణ మౌలిక వసతులు తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయని చెప్పారు.

భారత్-మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు ప్రారంభమైనట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక పెట్టు-బడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేయనున్నాయని చెప్పారు. భారత్ అనుసరించే 'పొరుగుకే తొలి ప్రాధాన్యం', 'మహాసాగర్' విధానాల్లో మాల్దీవులకు ముఖ్యమైన స్థానం ఉందన్నారు. రక్షణ సామర్థ్యాలను బలోపేతం

-మిగతా 2 లో

## మోడీ ప్రధానిగా 4,078 రోజులు

### మోడీ సరికొత్త రికార్డు

- ప్రధానిగా ఇందిరా గాంధీ రికార్డ్ బ్రేక్
- అత్యధిక రోజులు ప్రధాని పదవిలో ఉన్న తొలి నేత
- నాన్ స్టాప్ గా 4,078 రోజులు ఆ పదవిలోనే



**న్యూఢిల్లీ: జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. శుక్రవారంతో (జూలై 25) ఆయన ప్రధాని పదవిని చేపట్టిన 4,708 రోజులు పూర్తిచేసుకున్నారు. దీంతో దేశానికి ఏకబిగిన ఎక్కువ కాలం ప్రధానిగా పనిచేసిన రెండో వ్యక్తిగా నిలిచారు. దివంగత ఇందిరాగాంధీ 1966, జనవరి 24 నుంచి 1977 మార్చి 24 వరకు 4,077 రోజులు ప్రధానిగా ఉన్నారు. అయితే దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదట ఆ రికార్డు సాధించిన విషయం తెలిసిందే. 2014, మే 26న నరేంద్ర మోదీ తొలిసారి ప్రధానిగా బాధ్యలు చేపట్టారు. అనంతరం జరిగిన రెండు లోక్‌సభ ఎన్నికల్లోనూ ఆయన బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చారు. దీంతో

-మిగతా 2 లో



## ఐదోరోజు సాగని పార్లమెంట్

- ఉభయ సభల్లో విపక్షాల నిరసన
- సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు

**న్యూఢిల్లీ,**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే వాయిదా పడ్డాయి. దీంతో సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే..చర్చ జరిపేందుకు అనుమతిని ఇవ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు పడుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు.

-మిగతా 2 లో

## తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

- 28న జరపాలని సీఎం నిర్ణయం



**హైదరాబాద్,జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2

-మిగతా 2 లో



## బీసీ రిజర్వేషన్లు తప్పల తడక

- కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ది
- ఎంఐఎంకు లబ్ది చేకూరేలా రిజర్వేషన్లు
- బీసీని ప్రధానిని చేసిన ఘనత బీజేపీది
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ:**

ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. శుక్రవారంతో (జూలై 25) ఆయన ప్రధాని పదవిని చేపట్టిన 4,708 రోజులు పూర్తిచేసుకున్నారు. దీంతో దేశానికి

-మిగతా 2 లో

## అపరిచితుడిల వ్యవహరిస్తున్న రేవంత్

### ఒక్కోసారి రెమో..మరోసారి రామ్‌ల కనిపిస్తాడు



- కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు కాగితాలు ఇచ్చి గొప్పలు
- గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు
- 14 ఏళ్ల పోరాటం చేసి కేసీఆర్ తెలంగాణ సాధించారు
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పాల్సిందే
- లింగంపేట ఆత్మగర్జన సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**కామారెడ్డి, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

సీఎం రేవంత్‌లో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్‌లా కనిపిస్తాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు డిల్లీకి వెళ్తున్నాయి..

-మిగతా 2 లో



## ఓబీసీల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారు

- ఓబీసీలు వారి శ్రమకు తగిన ఫలితాలను అందుకోలేకపోతున్నారు
- 'బాగిదారి న్యాయ మహా సమ్మేళనం' కార్యక్రమంలో రాహుల్‌గాంధీ ఆవేదన

**న్యూఢిల్లీ,**

భారతదేశపు ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రతీకలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, రాయ్‌బరేలీ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. అలాంటి ఓబీసీలకు అన్ని రంగాల్లో వివక్ష ఎదురవుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 'బాగిదారి న్యాయ మహా సమ్మేళనం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఓబీసీల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారని అన్నారు. 2004 నుంచి తాను రాజకీయాల్లో ఉన్నానని, ఈ రెండు దశాబ్దాల కాలం వెనుదిరిగి చూసుకుంటే.. ఓబీసీల ప్రయోజనాలను కాపాడటం కోసం తాను చేయగలిగినంత చేయలేకపోయానని అనిపిస్తోందని పశ్చాత్తాపం వెలిబుచ్చారు. ఆ పొరపాటును ఇప్పుడు సరిదిద్దుకోవాలని అనుకుంటున్నానని,


-మిగతా 2 లో

## అశ్లీల కంటెంట్ యాప్‌లు నిషేధం

### కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరిక

**న్యూఢిల్లీ,**


అశ్లీల కంటెంట్‌ని ప్రసారం చేస్తున్న యాప్‌లపై కేంద్రం కొరడ ఝుళిపించింది. ఉల్లు, ఎఎల్‌టిటి సహా 24 యాప్‌పై కేంద్రం నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధం విధించిన కేంద్రం.. ఆ వెబ్‌సైట్లు, యాప్‌లు ఇంటర్నెట్‌లో కనిపించకుండా చేయాలని ఇంటర్నెట్ ప్రొవైడర్లను ఆదేశించింది ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఒటిటి ప్రసార యాప్‌లు, వాటి సర్వీస్ ప్రొవైడర్లు తాము



-మిగతా 2 లో

## ప్రధాని మోడీనే అవమానిస్తారా

- పొన్నంనో...మహేశ్ గౌడ్‌నో సీఎం చేస్తారా
- సీఎం రేవంత్ వ్యాఖ్యలకు బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు కౌంటర్



**హైదరాబాద్,జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు, భాస్కర్ అవార్డు ఇవ్వాలి.. నోబెల్ ప్రైజ్ కాదు, గోబెల్స్ ప్రైజ్ ఇవ్వాలి అంటూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సెటైర్లు వేశారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా రామచందర్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. నరేంద్ర మోడీ సీఎం అయ్యే ముందు నుంచే బీసీ.. అప్పటి నుంచి ఎన్నో కులాలు బీసీల్లో కలిసిపోయినట్లు గుర్తు చేశారు. ఇక, రాహుల్ గాంధీ తల్లి తండ్రులు వేర్వేరు మతాలకు చెందినవారు, ఆయన కులం ఏంటని ప్రశ్నించారు. నిజాలు తెలుసుకుని సిఎం మాట్లాడాలన్నారు. బిసి రిజర్వేషన్లపై

-మిగతా 2 లో

## తెలంగాణ కుల గణనతో హామీ నిలబెట్టుకున్న కాంగ్రెస్

- బీసీ రిజర్వేషన్లను నీరుగార్చే కుట్రలో బీజేపీ
- కాంగ్రెస్ ఢిల్లీ సమావేశలల్లో అన్ని అంశాలు చర్చించాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**న్యూఢిల్లీ,జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఢిల్లీలో అఖిల భారత నాయకత్వంతో కీలక సమావేశాలు జరిగాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిన్న ఖర్గే నివాసంలో తెలంగాణలో కులగణన, బీసీ రిజర్వేషన్లపై చర్చ జరిగింది.. భారత్ జోడో యాత్రలో అసమానతలు గమనించి కులగణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.. కేంద్రంలో అధికారంలోకి రాకపోయినా.. తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసిన కాంగ్రెస్ కుల గణన

-మిగతా 2 లో

# మోడీ ప్రధానిగా 4,078 రోజులు

(మొదటి తరువాయి)

వరసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీలకు విజయాన్ని అందించిన ఘనత నెహ్రూ, మోదీలకు దక్కుతుంది. అదేవిధంగా స్వాతంత్ర్యం తర్వాత జన్మించి అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన కాంగ్రెసేతర వ్యక్తిగా మోదీ రికార్డు సృష్టించారు. లోక్‌సభలో రెండు సార్లు పూర్తిస్థాయి మెజార్టీతో అధికారంలో వచ్చిన కాంగ్రెసేతర పార్టీ నేతగా కూడా ఆయన చరిత్రల్లోకెక్కారు. ఇందిరాగాంధీ (1971) తర్వాత అత్యధిక మెజార్టీతో అధికారం చేపట్టిన ప్రధానిగా నిలిచారు. ఇక ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దీర్ఘకాలం కొనసాగిన ఖ్యాతి మోదీకే చెందుతుంది. 2001, అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రి అయిన మోదీ, 2014లో ప్రధాని అయ్యేవరకు ఆ పదవిలో కొనసాగుతూ వచ్చారు. అప్పటినుంచి ప్రధానిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దేశంలో ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులందరిలో వరసగా ఆరు ఎన్నికల్లో ఒక పార్టీపక్ష నేతగా ఎన్నికైన ఏకైక నేత నరేంద్ర మోదీగా రికార్డు సృష్టించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 2002, 2007, 2012 ఎన్నికల్లో బీజేపీని గెలిపించారు. అదేవిధంగా 2014, 2019, 2024లో ప్రధాని అభ్యర్థిగా కమలం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. 1950లో మోదీ జన్మించారు. హీరాబెన్, దామోదర్ దాస్ మోదీ దంపతులకు ఆయన మూడో సంతానం. విద్యార్థి దశలోనే ఆర్ఎసఎసలో చేరి స్వయంసేవక్‌గా పనిచేశారు. ఆ సమయంలోనే రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. అతికొద్దికాలంలోనే బీజేపీ అగ్రనాయకత్వం దృష్టిని ఆకర్షించారు. మోదీని ఎల్‌కే ఆడ్వాణీ ప్రోత్సహించారు. 1990లో ఆడ్వాణీ రథయాత్రలో మోదీ పాల్గొన్నారు. 1992లో మురళీ మనోహర్ జోషి చేపట్టిన కన్యాకుమారి-కశ్మీర్ ఏక్తా యాత్రకు మోదీ జాతీయ ఇన్‌చార్జిగా పనిచేశారు. 2001లో గుజరాత్ సీఎం అయ్యారు. గోద్రా అల్లర్ల సమయంలో మోదీ తీరుపై తీవ్రవిమర్శలొచ్చాయి. సీఎం పదవికి రాజీనామా చేయాలనే డిమాండ్లు ఎన్డీయే మిత్రపక్షాల నుంచి సైతం వచ్చాయి. అయినప్పటికీ 2014 మేలో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టేవరకు గుజరాత్ సీఎంగా పనిచేశారు. తన హయాంలో వరుసగా మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికలలో పార్టీని మోదీ గెలిపించారు.

# అపరిచితుడిలా వ్యవహరిస్తున్న రేవంత్

(మొదటి తరువాయి)

రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు- రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు, అన్న బాబాసాహెబ్ బాటలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం కేసీఆర్ ఉద్యమించారని పేర్కొన్నారు. లక్షలాది మందిని సమీకరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అవసరాన్ని వాళ్లకు బోధించి, ఎత్తిన జెండా దించకుండా 14 ఏళ్ల పాటు- కేసీఆర్ కొట్లాడితే తెలంగాణ వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఆ మహనీయున్ని గౌరవించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రపంచం లో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా గౌరవించుకున్నామని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును సెక్రటేరియట్ కు పెట్టిన ఒకే ఒక ముఖ్యమంత్రి భారతదేశంలో కేసీఆర్ ఒక్కరే అని కొనియాడారు. అంబేద్కర్‌ను అంత గొప్పగా గౌరవించుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఇంకెవరూ లేరని అన్నారు. దళితుల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో లక్షలాది దళితులకు మేలు చేయాలన్న సంకల్పంతో దళిత బంధు పథకాన్ని కేసీఆర్ తీసుకొచ్చారని కేటీఆర్ తెలిపారు. దళిత బంధు పేరుమీద కేసీఆర్ రూ.10 లక్షల మాత్రమే ఇస్తున్నారని.. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రకటించారని గుర్తుచేశారు. అన్ని ప్రభుత్వ పనుల్లో 26శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్నారని.. దళిత, గిరిజనులు ఇండ్లు నిర్మించుకుంటే ఆరు లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆరు పైసలు కూడా ఇవ్వని సిగ్గులేని ప్రభుత్వం రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో అని కేటీ-ఆర్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో అన్ని వర్గాల ప్రజలు దారుణంగా మోసపోయారని అన్నారు. రెండుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయన్న కారణంగా మొన్న రైతుబంధు వేశాడని అన్నారు. అరకొరగా రైతుబంధు వేసి సంబరాలు చేసుకోమంటు-న్న దిక్కుమాలిన ప్రభుత్వం ఇది అని విమర్శించారు. కేసీఆర్ రైతులకు రూ.10,000 ఇస్తే తాము రూ.15000 ఇస్తామన్నారని.. ముసలి వాళ్లకు ఇస్తున్న 2 వేల పెన్షన్ ను రూ.4000 చేస్తామన్నారని గుర్తుచేశారు. కేసీఆర్ ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నాడు తాము అధికారంలోకి వస్తే ఇద్దరికీ ఇస్తామన్నారన్నారు. అత్తకు 4,000, కోడలు 20,000 ఇస్తామన్నారు. కాని అధికారంలో వచ్చాక ఈ హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలుచేయడం లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సి ఉంటే దాన్ని చివరకు రూ.12 వేల కోట్లకు కుదించి అది కూడా సగమే చేశారని అన్నారు. ఆడబిడ్డలకు తులం బంగారం, నెలకు 2,500 రూపాయలు ఇవ్వడం లేదు. వడ్లకు బోనస్ ఇస్తామని అన్ని బోగస్ మాటలు చెప్పారని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరి ఉద్యోగాలు ఊడగొడితే మొదటి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పూర్తైన నియామకాలకు సిగ్గు లేకుండా ఆఫర్ లెటర్లు ఇస్తూ తామే ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. మంది పిల్లల్ని నా పిల్లలని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అప్పులపాలు చేశారని కాంగ్రెస్ వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో కూడా కేసీఆర్ గారు ఆపకుండా రైతుబంధు, కేసీఆర్ కిట్లు-, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గురుకులాల్లో సన్న బియ్యం పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉన్నవారికే ఆదాయాన్ని తెచ్చే సత్తా ఉంటు-ంది. సంపద పెంచి పేదలకు పంచే తెలివి ఉంటు-ందని అన్నారు. రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రమే టకీ టకీమని డబ్బులు పడుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటే తూటా. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ను గెలిపించుకుంటేనే అహంకారంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి, ఆయన తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని అన్నారు.

# బీసీ రిజర్వేషన్లు తప్పల తడక

(మొదటి తరువాయి)

ఏకబిగిన ఎక్కువ కాలం ప్రధానిగా పనిచేసిన రెండో వ్యక్తిగా నిలిచారు. దివంగత ఇందిరాగాంధీ 1966, జనవరి 24 నుంచి 1977 మార్చి 24 వరకు 4,077 రోజులు ప్రధానిగా ఉన్నారు. అయితే దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదట ఆ రికార్డు సాధించిన విషయం తెలిసిందే. 2014, మే 26న నరేంద్ర మోదీ తొలిసారి ప్రధానిగా బాధ్యలు చేపట్టారు. అనంతరం జరిగిన రెండు లోక్‌సభ ఎన్నికల్లోనూ ఆయన బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చారు. దీంతో వరసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీలకు విజయాన్ని అందించిన ఘనత నెహ్రూ, మోదీలకు దక్కుతుంది. అదేవిధంగా స్వాతంత్ర్యం తర్వాత జన్మించి అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన కాంగ్రెసేతర వ్యక్తిగా మోదీ రికార్డు సృష్టించారు. లోక్‌సభలో రెండు సార్లు పూర్తిస్థాయి మెజార్టీతో అధికారంలో వచ్చిన కాంగ్రెసేతర పార్టీ నేతగా కూడా ఆయన చరిత్రల్లోకెక్కారు. ఇందిరాగాంధీ (1971) తర్వాత అత్యధిక మెజార్టీతో అధికారం చేపట్టిన ప్రధానిగా నిలిచారు. ఇక ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దీర్ఘకాలం కొనసాగిన ఖ్యాతి మోదీకే చెందుతుంది. 2001, అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రి అయిన మోదీ, 2014లో ప్రధాని అయ్యేవరకు ఆ పదవిలో కొనసాగుతూ వచ్చారు. అప్పటినుంచి ప్రధానిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దేశంలో ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులందరిలో వరసగా ఆరు ఎన్నికల్లో ఒక పార్టీపక్ష నేతగా ఎన్నికైన ఏకైక నేత నరేంద్ర మోదీగా రికార్డు సృష్టించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 2002, 2007, 2012 ఎన్నికల్లో బీజేపీని గెలిపించారు. అదేవిధంగా 2014, 2019, 2024లో ప్రధాని అభ్యర్థిగా కమలం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. 1950లో మోదీ జన్మించారు. హీరాబెన్, దామోదర్ దాస్ మోదీ దంపతులకు ఆయన మూడో సంతానం. విద్యార్థి దశలోనే ఆర్ఎసఎసలో చేరి స్వయంసేవక్‌గా పనిచేశారు. ఆ సమయంలోనే రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. అతికొద్దికాలంలోనే బీజేపీ అగ్రనాయకత్వం దృష్టిని ఆకర్షించారు. మోదీని ఎల్‌కే ఆడ్వాణీ ప్రోత్సహించారు. 1990లో ఆడ్వాణీ రథయాత్రలో మోదీ పాల్గొన్నారు. 1992లో మురళీ మనోహర్ జోషి చేపట్టిన కన్యాకుమారి-కశ్మీర్ ఏక్తా యాత్రకు మోదీ జాతీయ ఇన్‌చార్జిగా పనిచేశారు. 2001లో గుజరాత్ సీఎం అయ్యారు. గోద్రా అల్లర్ల సమయంలో మోదీ తీరుపై తీవ్రవిమర్శలొచ్చాయి. సీఎం పదవికి రాజీనామా చేయాలనే డిమాండ్లు ఎన్డీయే మిత్రపక్షాల నుంచి సైతం వచ్చాయి. అయినప్పటికీ 2014 మేలో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టేవరకు గుజరాత్ సీఎంగా పనిచేశారు. తన హయాంలో వరుసగా మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికలలో పార్టీని మోదీ గెలిపించారు.

# ప్రధాని మోడీనే అవమానిస్తారా

(మొదటి తరువాయి)

తప్పు పట్టించరాదన్నారు. దత్తాత్రేయని వైస్ ప్రెసిడెంట్ చేయమన్నట్టే, మేము కూడా పొన్నం ప్రభాకర్‌ను లేదా మహేష్ గౌడ్‌ను సీఎం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. బీజేపీ బీసీ పక్షపాతి.. బీసీలను పార్టీకి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు.. మేము 42 శాతం రిజర్వేషన్‌కు సపోర్టు ఇస్తున్నాం.. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కేంద్రంపై నెట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. బీజేపీలో ఉన్న రెడ్డి నేతలెవరూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా లేరని, పార్టీ లీడర్ మహేశ్వర్ రెడ్డి కూడా ఈ విషయాన్ని తెలియజేశారని రామచందర్ రావు చెప్పారు. గవర్నర్ దత్తాత్రేయ మీద రేవంత్ రెడ్డికి ప్రేమ ఉండడం సంతోషం అని రామచందర్ రావు తెలిపారు. నరేంద్ర మోడీ బిసి కాదని రేవంత్ రెడ్డి అవమానించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కన్వర్టడ్ అని రేవంత్ రెడ్డి కొత్త పదం సృష్టించారని రామచందర్ రావు ఎద్దేవ చేశారు. అయితే, పార్టీలో పోస్టుల కోసం ఒత్తిడి చేయొద్దు అన్నారు. మనం అందరం పార్టీ కార్యకర్తలమే, పదవులు వచ్చినవారు ఎక్కువ కాదు, రానివారు తక్కువ కాదని వెల్లడించారు.

## తెలంగాణ కుల గణనతో హామీ నిలబెట్టుకున్న కాంగ్రెస్

(మొదటి తరువాయి)

చేసింది అన్నారు. 56 ప్రశ్నలతో.. 150 ఇండ్లను ఒక బ్లాక్ గా చేసి, శాస్త్రీయ బద్ధంగా కులగణన చేశాం.. సర్వేలో మూడున్నర కోట్ల ప్రజలు స్వచ్ఛందంగా తమ సమాచారం ఇచ్చారు.. బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును గవర్నర్ కు పంపించాం.. రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది.. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కాంగ్రెస్ ఆలోచిస్తుంది.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో పాటు- కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చాం.. తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి అద్భుతమైన సర్వేను సిద్ధం చేశారనీ అగ్రనాయకులు చెప్పారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇక, బీజేపీ అభ్యంతరాలు చెప్పాలనుకుంటే అసెంబ్లీలోనే లెవనెత్తాల్సింది.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంటే బీజేపీ నేతలు భయపడుతున్నారని మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు. కిషన్ రెడ్డి జాగ్రత్త.. ప్రతిపక్ష నాయకుడిగా బీజేపీ బీసీకి అవకాశం ఇవ్వలేదు.. బండి సంజయ్ ను తొలగించి.. కిషన్ రెడ్డి ప్రెసిడెంట్ అయ్యారు.. తెలంగాణలో కమలం పార్టీ గెలిచే అవకాశం లేదు.. బీఆర్ఎస్ తో కుమ్మక్కై రాష్ట్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.. ముస్లింల రిజర్వేషన్లు గురించి బీజేపీ మాట్లాడుతుంది.. ముందు మీరు అధికారంలో ఉన్న రాష్టాల్లోముస్లిం రిజర్వేషన్లు తొలగించండి అని సవాల్ విసిరారు.

## మాల్దీవులకు
# భారత్ అండ

(మొదటి తరువాయి)

చేసుకునేందుకు ద్వీప దేశానికి భారత్ ఎప్పుడూ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం మాల్దీవులకు వెళ్లిన ప్రధాని మోదీకి అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు సహా కీలక మంత్రులు వెలెనా ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సైనికుల నుంచి ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరించారు. ఇరుదేశాల మంత్రుల స్థాయిలో చర్చలతోపాటు- మోదీ, మొయిజ్జుల మధ్య భేటీలు జరిగాయి. ఈ సందర్భంగా పలు ద్వైపాక్షిక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు- తెలిసింది.

# ఐదోరోజు సాగని పార్లమెంట్

(మొదటి తరువాయి)

లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ జరపనున్నట్లు తెలిపారు. సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ఎస్ఐఆర్ సవరణ అంశాన్ని లేవనెత్తడానికి యత్నించారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు- ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు. ముందుగా సభ ప్రారంభమైన వెంటనే తమిళనాడు నుండి కొత్తగా ఎన్ని-కై-న కమల్‌హాసన్, రాజాతి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్‌లు ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై చర్చను డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రారు తిరస్కరించారు. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకార్మికులపై వివక్ష, భారత్ -యుకెల మధ్య టిఎస్ఎ ఒప్పందం వంటి వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద 28 నోటీ-సులిచ్చారు. మధ్యాహ్నం 12గంటల వరకు సభ వాయిదా పడింది. వాయిదా అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడటానికి యత్నించారు. కానీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది.

# తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

(మొదటి తరువాయి)

గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు- తెలుస్తోంది. మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు- సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. దుగురు మంత్రులు దిల్లీలోనే ఉండటంతో క్యాబినెట్ సమావేశం వాయిదా వేయాలని సీఎం నిర్ణయించారు. ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్ భేటీ- నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## ఓబీసీల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారు

(మొదటి తరువాయి)

సమస్యలు సరిగా అర్థం చేసుకుంటేనే పరిష్కారం సాధించగలమని వ్యాఖ్యానించారు. అందుకోసం చరిత్ర తెలుసుకోవాలని రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో దళితుల చరిత్రను అంబేడ్కర్ అర్థం చేసుకున్నారని చెప్పారు. తెలుసుకోవడానికి ఓబీసీల చరిత్ర ఎక్కడుందని, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ఉద్దేశపూర్వకంగా ఆ చరిత్రను చెరిపేశాయని ఆరోపించారు. ఓబీసీలు వారి శ్రమకు తగిన ఫలితాలను అందుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'కార్పొరేట్ ఇండియాలో ఓబీసీలు ఎక్కడున్నారు? మీడియా రంగంలో వారికి స్థానం ఎక్కడుంది?' అని ఆయన ప్రశ్నించారు. కులగణన కూడా ఎప్పుడో చేయాల్సిందని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తాము తప్పకుండా కులగణన పూర్తిచేస్తామని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా భాషా వివాదంపైనా రాహుల్‌గాంధీ స్పందించారు. అభివృద్ధిలో విద్యే ప్రధానమని, ఇంగ్లిష్ నేర్చుకుంటే అవకాశాలు రెట్టింపవుతాయని చెప్పారు. బీజేపీ నేతలు మాత్రం ఇంగ్లిష్‌ను వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. ప్రాంతీయ భాషలూ ముఖ్యమేనని, దాంతోపాటు ఆంగ్ల ప్రాధాన్యాన్నీ అర్థం చేసుకోవాలని అన్నారు.

# అశ్లీల కంటెంట్ యాప్‌లు నిషేధం

(మొదటి తరువాయి)



ప్రసారం చేసే కంటెంట్ విషయంలో బాధ్యతయుతంగా ఉండాలని పేర్కొంది. చట్టాలను ఉల్లంఘించే కంటెంట్‌ను ప్రసారం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఉల్లు, ఎఎల్‌టిటి, బిగ్ షాట్స్, బూమెక్స్, నవరస లైట్, గులాబ్ యాప్, కంగన్ యాప్, బుల్ యాప్, జల్వా యాప్, వావ్ ఎంటర్-టైన్‌మెంట్, లుక్ ఎంటర్-టైన్‌మెంట్, హిట్ ప్రైమ్, ఫినియో, షో ఎక్స్, సోల్ టాకీస్, అడ్డా టివి, హాట్‌ఎక్స్ విఐపి, హల్‌చల్ యాప్, మూడ్‌ఎక్స్, నియాన్‌ఎక్స్ విఐపి, ఫ్యుగి, మోజ్‌ఫిక్స్, -ట్రైప్లిక్స్ వంటివాటిని నిషేధించారు. దేశంలో అశ్లీల కంటెంట్‌పై నిషేధం ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఏదో ఒక మార్గంలో ఆ కంటెంట్‌ని ప్రసారం చేస్తున్నారు కొందరు. కొందరైతే.. అశ్లీల కంటెంట్ కోసం ఏకంగా యాప్స్‌ని తయారు చేసి.. దాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు.


### 2025 జూలై 26, శనివారం -తెలుగు పంచాంగం




**మాసం - పక్షం**
శ్రావణమాసం (అమాంత) సుక్లపక్షం
**తిథి**
విధియ (ద్వితీయ): జులై 25 రాత్రి 11:23 నుండి జులై 26 రాత్రి 10:42 వరకూ
తదియ (త్రితీయ): జులై 26 రాత్రి 10:42 నుండి జులై 27 రాత్రి 10:42 వరకూ
**నక్షత్రం**
ఆశ్లేష: జులై 25 సాయంత్రం 4:00 నుంచి జులై 26 సాయంత్రం 3:52 వరకూ
మఘ: జులై 26 సాయంత్రం 3:52 నుంచి జులై 27 రాత్రి 4:23 వరకూ
**శుభ సమయాలు**
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:21 - 5:09
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:57 - 12:48
అమృతకాలం: మధ్యాహ్నం 2:16 -3:52 ??
**అశుభ సమయాలు**
రాహుకాలం: ఉదయం 9:10 - 10:46
యమగండం: మధ్యాహ్నం 1:58 -- 3:35
దుర్ముహూర్తం: ఉదయం 7:40 -8:31
వర్జ్యం: రాత్రి లోగడ నుంచి ఉదయం మధ్యాహ్నం వరకు రెండు విడతలు


## జెల్ పల్లి మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వినోద్ కుమార్

- మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ చేతుల మీదుగా.. నియామక పత్రం



**జెల్ పల్లి,జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్లపల్లి మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా యంజాల వినోద్ కుమార్ నియామకం...మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోగల తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేసి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి చేతులా మీదుగా జల్పల్లి మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా యంజాల వినోద్ కుమార్ నిలి నియమించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టీపీసీసి కార్యదర్శి దేపా భాస్కర్ రెడ్డి , మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ వత్తుల నారాయణ, సమన్వయకర్త, స్వర్ణగంటి సుభాష్, జలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాంగిర్ భాయ్ , ఐఎన్టియుసి అధ్యక్షులు నవీన్ గౌడ్,జనరల్ సెక్రెటరీ భాను ప్రసాద్, తుక్కుగూడ మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కప్పల రాజుగారు, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోల్లపల్లి కుమారస్వామి,వైస్ చైర్మన్ ఎర్ర సురేందర్,12 వార్డు సీనియర్ నాయకుడు పందెం కొండలు యాదవ్, జలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు మాధవ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి తెలంగాణ రథసారథి ఎన్ రామచందర్ రావు



**బడంగ్పేట్ జులై 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్ పేట్ గ్రామంలో అతి ప్రాచీన దేవాలయం అయినటువంటి స్వయంభు శ్రీ పద్మావతి అలవేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ బిజెపి చీఫ్ రామచందర్ రావుకి వేద ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు బ్రాహ్మణ సంఘం నాయకులు చక్రవర్తుల జగన్మోహన చార్యులు, మంగ రాఘవరావు, మదన్మోహన చార్యులు, ప్రమోద్, భువన చందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం నాయకుడు బుర్ర దిలీప్ గౌడ్ జన్మదిన వేడుకలు



**ఇబ్రాహీంపట్నం,జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర దిలీప్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానికంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కంబాలపల్లి భరత్ కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు మాదారం రమేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు సురమోని సత్యనారాయణ, చెరుకూరి మహేందర్, ప్రముఖ న్యాయవాది రమేష్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రావణ్ కుమార్ రెడ్డి, బీజేపీ నాయకులు రామిడి మహేంద్ర రెడ్డి, శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ ఎన్ను గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం మహాదానం




**సుల్తాన్పూర్, జూలై 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నేత్రదానం అత్యున్నత దానంగా పరిగణించాలంటూ సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మ చారి పిలుపునిచ్చారు. శుక్రవారం ఇక్కడ నిర్వహించిన నేత్రదాత ముద్రవేణి నరేష్ సంస్మరణ సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బంధుమిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. నేత్రదాత జ్ఞాపకాన్ని ఆయన భార్య లావణ్య, కుమారుడు రిషిత్, తల్లిదండ్రులు లక్ష్మీ -రాములు, అన్న -వదిన సతీష్-అపర్ణలకు తాజా మాజీ సర్పంచ్ అర్షణ పెల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ మండల కన్వీనర్ గాజర్ల తిరుపతి, జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, ప్రచార కార్యదర్శి వాసు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకే మా లక్ష్యం: శంభీపూర్ క్రిష్ణ



**దుండిగల్, జూలై 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణను పలువురు ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఆయన, పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి, వారి సహకారంతో పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## వైనాల రాజుకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి



**కమాన్‌పూర్, జూలై 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మండల కాంగ్రెస్ నేత వైనాల రాజు కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులయ్యారు. పార్టీకి చేసిన సేవల్ని గుర్తించిన ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. నియామకంతో మండల కాంగ్రెస్‌లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## కేసీఆర్ కిట్లను పంపిణీ



**యాచారం,జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా యాచారం మండలం కొత్తపల్లి గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎండీ హబీబుద్దీన్ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కేసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది కేసీఆర్ ముందు చూపుతో ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది మాటలతో ఆరు హామీలు 420 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ కేవలం కేసీఆర్ ని దూషిస్తూ కాలయాపన చేస్తున్నారు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయకుండా ప్రజల నోట్లో మట్టి కొట్టిన సందర్భంలో రాబోయే రోజుల్లో కేసీఆర్ రే తెలంగాణకు శ్రీరామరక్ష కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎండి హబీబుద్దిన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలే రమేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్‌లో భద్రతపై ఎస్పీ కసరత్తు




**నాగర్‌కర్నూల్, జూలై 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో గోల్డ్ షాపులు, బ్యాంకులు, ఫైనాన్స్ ఆఫీసుల భద్రతపై జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీప ప్రాంతాల్లో తరచుగా జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో, ఆధునిక సాంకేతిక పద్ధతులు వినియోగించాలని సూచించారు. అలారం ఫీచర్ కలిగిన 360ళీ సీసీ కెమెరాలు, ఎన్వీఆర్‌తో పాటు క్లౌడ్ రికార్డింగ్, రోడ్డు కవర్ అయ్యే విధంగా ముందు భాగంలో కెమెరా అమరికలపై దిశానిర్దేశం చేశారు. ఏటీఎంల భద్రతా చర్యలను సమీక్షిస్తూ, ఆఫీసు సిబ్బందిపై నిఘా కూడా కొనసాగించాలన్నారు. ప్రతిరోజూ నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ, జిల్లా ప్రశాంతంగా ఉండేలా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని ఎస్పీ వెల్లడించారు. ప్రజల సహకారంతో దొంగతనాలను అరికట్టగలమన్న నమ్మకంతో సమావేశం ముగిసింది.

## విజిబుల్ పోలీసింగ్‌తో నేరాలు నియంత్రణ

- సిఐ కృష్ణంరాజు




**యాచారం,జూలై 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పోలీసులు, ప్రజల మధ్య పరస్పరం కలిసి పని చేస్తే శాంతి భద్రతలు కాపాడుకోవచ్చని సిఐ కృష్ణంరాజు అన్నారు. పోలీసులు విజిబుల్ పోలీసింగ్‌ను అమలు చేస్తున్నారు. దీని ద్వారా నేరాల సంఖ్యను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ పరిధిలోని హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో మీరా?న్ పేట గ్రామంలో SHO లిక్కి కృష్ణంరాజు ప్రజల మధ్యలో తిరుగుతూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. SBI బ్యాంకులో సెక్యూరిటీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈ కృష్ణంరాజు మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకవస్తే పరిష్కరించే విధంగా కృషి చేస్తారని తెలిపారు. వాహనదారులు శిరస్త్రాణం దరించాలన్నారు. సైబర్ నేరాలు, గంజాయి , డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏస్ ఐలు తేజం రెడ్డి, వంశి , పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మహేశ్వరం గడ్డపై కాషాయం జండా ఎగరవేస్తాం

❐ స్థానిక సంస్థ ఎన్నికలలో..
అత్యధిక సీట్లు గెలిచి తీరుతాం



బడంగ్పేట్ జులై 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గ పర్యటన లో తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావు... ఘన స్వాగతం పలికిన శ్రీరాములు అందెల స్థానిక సంస్థల ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటాం - ఎన్.రామచందర్ రావు తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఎన్.రామచందర్ రావు తొలిసారి మహేశ్వరం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తో కలిసి తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్.రామచందర్ రావుకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి పత్రిక సమావేశంలో లిఎన్.రామచందర్ రావు మాట్లాడుతూ...
కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పేరుతో ముస్లింలకు కేటాయిస్తున్న రిజర్వేషన్ ఎత్తివేస్తే బిజెపికి ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని అలాగే జడ్పీ చైర్ పర్సన్ ని కూడా కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా ఏపీఎంసీ కన్వీనర్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి నూతనంగా నిర్మించినటువంటి ఏ.ఆర్.ఆర్ రిసార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సుధాకర్ శర్మ, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీరకర్ణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్, డివిజన్ అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై బల్మూర్ బీజేపీ నేతల కార్యశాల



బల్మూర్, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వ్యూహాల రూపకల్పన కోసం బల్మూర్ మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలు సమావేశమయ్యారు. మండల అధ్యక్షుడు బాలస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యశాలలో ఎన్నికల ఇన్‌చార్జి వెంకట్ శెట్టి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఆంబోతు ధర్మనాయక్, మాజీ అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మడియ రాధమ్మ, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మండల అధికార ప్రతినిధులు, బూత్ అధ్యక్షులు, శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట జూనియర్ కళాశాల భూమి పరిరక్షణపై ఏబీవీపీ ఉద్యమం



అచ్చంపేట, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన సర్వే నెంబర్ 166 భూమిని కొంత మంది అధికారుల అండదండలతో కాజేయాలని చేస్తున్న ప్రయత్నాలను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) అడ్డుకుంది. ఈ సందర్భంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మొక్తల శాంతన్ మాట్లాడుతూ, 1982లో సేవా దృక్పథంతో దాతలు ఇచ్చిన భూమిని తప్పుడు పత్రాలతో స్వాధీనం చేసుకోవాలని చేసిన ప్రయత్నాలను ఖండిస్తున్నామన్నారు. విద్యాభూములను కాజేయాలని చూస్తే ఏబీవీపీ నిర్బంధంగా ఉద్యమాలకు దిగుతుందని హెచ్చరించారు. ఆధికారులు వెంటనే కళాశాల భూమి చుట్టూ ప్రహరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శివశంకర్, ఆనంద్, సాయి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపేట్ సీసీ రోడ్డు ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, జూలై 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ మా మెయిన్‌రోడ్‌లో పాదచారులకు ఎదురయ్యే ఇబ్బందులను నివారించేందుకు మునిసిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు మంజూరుకు కృషి చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, ఈరోజు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పద్మ రావు, కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్ రావు, జి.మల్లేష్, జి.శ్రీను, హరివర్ధన్ రావు, రేవంత్ రెడ్డి, కొలన్ మనోజ్ రెడ్డి, కె.రాకేష్, అంజయ్య గౌడ్, నవీన్, వంశీ కృష్ణ, ఎండి తారే, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అజిలాపూర్ యూపీఎస్ స్కూలు సందర్శించిన పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు



వెల్దండ, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలోని యూపీఎస్ స్కూలులో విద్యా పరిస్థితులను పరిశీలించేందుకు పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ పర్యటించారు. కార్యక్రమంలో పాల్గొని ఆయన హిందీ, ఇంగ్లీష్, సోషల్ సబ్జెక్టులకు ఉపాధ్యాయుల కొరతపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ, “6 నుంచి 8 తరగతులకు సంబంధించి బోధన జరుగుతున్నా, సంబంధిత సబ్జెక్టు టీచర్లు లేకపోవడం విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఇది ఎప్పటికైనా పరిష్కరించాల్సిన సమస్య” అని అన్నారు. అలాగే యూపీఎస్ స్కూల్‌తో పాటు ఉప్పలగట్టు తండా, రావిచెట్టు బాయి తండా, పోచమ్మగడ్డ తండాల్లోని ప్రాథమిక పాఠశాలలకు పెయింటింగ్ అవసరమని పేర్కొన్నారు. పిడిఎస్యు ఆధ్వర్యంలో సమస్యలను గుర్తించే దిశగా సర్వే నిర్వహించబడింది. విద్యా రంగ అభివృద్ధిపై అధికారుల స్పందన లేకుంటే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రామ్, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు చట్టాల గురించి తెలుసుకోవాలి.

❐ పంటలను పరిశీలించి,సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే.
❐ రైతు సాగు యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య, రైతు కమిషన్ సభ్యులు భూమి సునీల్.





చేవెళ్ల,జులై 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
రంగారెడ్డి జిల్లా చేవెళ్లే నియోజకవర్గం మొయినాబాద్ మండల కేంద్రంలో రైతులతో ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ...రైతులు చట్టాల గురించి తెలుసుకుని,ప్రతి రైతుకు సాగుకు సంబందించిన న్యాయ సేవల గురించి కచ్చితంగా అవగాహనా కలిగి ఉండాలని కోరారు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్,చేవెళ్ల పట్టణంలోని రైతు వేదికలలో నిర్వహించిన రైతు సాగు యాత్ర కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ సభ్యులు భూమి సునీల్, భూదాన్ మాజీ చైర్మన్ రాజేందర్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే యాదయ్య హాజరయ్యారు. ఇందులో భాగంగా భూమీ సునీల్ సారథ్యంలో 'లీఫ్స్' సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలను చెయ్యడమే లక్ష్యంగా ఎవరి కోసమైతే చట్టాలు,సంక్షేమ పథకాలు తీసుకువచ్చారో వారికి ఆ విషయాలు అవగాహన లేకపోతే ఎలా అనే విషయాల పై ప్రతి రైతుకు సాగుకు న్యాయ సేవలు అందాలంటూ సూచించారు. మొయినాబాద్ మండలం షాపూర్ గ్రామంలో పంటలను పరిశీలించి,రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మొయినాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూపాయలు ఆరులక్షల ముప్పైమూడు వేలు విలువ గల 11 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు...

## శ్రావణ శివపూజల మహోత్సవం

❐ శ్రీశైల గౌడ నాయకుల ఆధ్యాత్మిక యాత్ర




వెల్దండ, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
శ్రావణమాసం తొలి రోజును పురస్కరించుకొని ఆధ్యాత్మికతకు కేంద్రబిందువైన శ్రీశైలం పుణ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. జ్యోతి???ంగంగా ప్రసిద్ధిచెందిన శ్రీ మల్లికార్జున స్వామి మరియు శక్తిపీఠమైన భ్రమరాంబ అమ్మవార్ల అభిషేకం శ్రద్ధా భక్తులతో అంగరంగ వైభవంగా జరిగింది. పవిత్ర కుంకుమార్చన, అర్పణ కార్యక్రమాల ద్వారా భక్తులు తమ భక్తిశ్రద్ధను వ్యక్తం చేశారు. ఈ మహోత్సవ పూజల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, కేఈ కుమార్, కొమ్మగోని శ్రీనివాస్ గౌడ్, మట్ట విష్ణు, మట్ట భరత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి గౌడ్, కర్నూలు జిల్లా అధ్యక్షుడు గంగాధర్ గౌడ్ తో పాటు ఉమ్మడి జిల్లాల గౌడ సంఘం నాయకులు కూడా స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు



మహేశ్వరం,జులై 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామం లో తీగలకుంట తండాకు చెందిన కొర్ర. రవి నాయక్, మాజీ సర్పంచ్. మాజీ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి దశరథ ఆధ్వర్యంలో... కాంగ్రెస్ పార్టీలో చేరారు.. రవి నాయక్ మాట్లాడుతూ... నేను ఒక్కడినే కాదు.. అతి త్వరలోనే నాతోపాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నాం అని తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు. హై స్కూల్ చైర్మన్, గాజులపల్లి నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి: కెఎల్ఆర్



మహేశ్వరం జులై 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో.. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..కాలనీల సమస్యలను తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బడంగ్ పేట కార్పొరేషన్ కుర్మల్ గూడ జన్నురం కాలనీ వాసులు... సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోద్రమోని మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కేఎల్ఆర్ ను కలిశారు. తుక్కుగూడ కార్యాలయంలో పార్క్, మంచినీటి కొరత, స్మశానవాటిక సమస్యలపై కిచ్చెన్నకు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి... సంబంధిత అధికారులతో మాట్లాడారు. సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దాలని కోరారు. బోనాల సందర్భంగా విద్యుత్, వాటర్, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని కేఎల్ఆర్ సూచించారు. అమ్మవారి బోనాలకు రావాలని కిచ్చెన్నగారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ స్కూల్‌లో శ్రావణమాస శోభ



కరీంనగర్, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
పవిత్ర శ్రావణమాస ఆరంభాన్ని పురస్కరించుకుని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో శ్రావణ మహోత్సవ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, సరస్వతి మాత విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం అని, మహిళలు సౌభాగ్యం కోసం గౌరీ వ్రతాలు, ఉపవాసాలు పాటిస్తూ పూజలు నిర్వహిస్తారని తెలిపారు. నాగుల పంచమి, రాఖీ పౌర్ణమి, శ్రీకృష్ణాష్టమి వంటి పండుగలు ఈ మాసంలో విశిష్టంగా జరుపుకుంటారని వివరించారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

- **లక్ష్యం**

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

**మిషన్**

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం



## ఓపెన్ జిమ్ చిల్డ్రన్స్ పార్క్ ప్రారంభోత్సవం

- క్రమం తప్పకుండా రోజుకు అరగంట వ్యాయామం చేయాలి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి : దేవి రెడ్డి సుధీర్ రెడ్డి





**ఎల్ బి నగర్ జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామహిల్స్ కాలనీ సంక్షేమ సంఘం నందు నూతన ఓపెన్ జిమ్ మరియు చిల్డ్రన్ పార్కును ప్రారంభించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎప్పుడు చదువులతో కుస్తీ పడే యువత మానసిక పునరుత్తేజానికి వ్యాయామం అవసరం.ప్రతిరోజు క్రమం తప్పకుండా రోజుకు కనీసం అరగంట సేపు వ్యాయామం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,రుద్ర యాదగిరి నేత,విజయ్ భాస్కర్ రెడ్డి,అనిల్ కుమార్,భాస్కర్ యాదవ్ కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణి

**ఇబ్రహింపట్నం జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి 26 శనివారం రోజు కార్యక్రమాలు. మధ్యాహ్నం -2:00 గం" లకు పెద్ద అంబర్ పేట్ ఓఆర్ఆర్ పరిధిలోని తారా కన్వెన్షన్ హాల్ లో, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ లకు సంబందించిన నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలసి పాల్గొంటారు అని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

## శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు పొందిన మంత్రి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలో ఉన్న శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అలయ అర్చకులు మంత్రికి శేషవస్త్రం అందజేయడంతో పాటు ఆలయ సత్కారం చేశారు.

ఈ పుణ్యసంధర్భం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో ప్రజా వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**హైదరాబాద్, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** గాంధీ భవన్‌లో శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఇప్పటి వరకు మంత్రులతో "ముఖాముఖీ" కార్యక్రమాలు నిర్వహిస్తున్న గాంధీ భవన్‌లో, తాజా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు ప్రతి రోజు ఇద్దరు ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలు స్వీకరించే విధానం కొనసాగుతోంది.అందులో భాగంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రజలను ఎదుర్కొంటూ, వారి వినతులను స్వీకరించడమే కాకుండా సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా సంప్రదించి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా నుండి పెద్ద ఎత్తున ప్రజలు గాంధీ భవన్‌కు తరలిరావడం గమనార్హం.ఎన్నిస్థాయిల ప్రజలు, ఏ సమస్య అయినా పరిష్కారానికే వచ్చారు అన్న ఆత్మీయత, ఎమ్మెల్యే చూపిన స్పందన కార్యకర్తలలో కొత్త ఉత్తేజాన్ని కలిగించింది.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మంత్రి, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో మంత్రిని సత్కరించారు.అనంతరం 12 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో నిర్మించిన నాగమయ్య దేవాలయాన్ని, 15 లక్షల వ్యయంతో పూర్తయిన పుట్ట బంగారం మండపాన్ని ప్రారంభించారు. అలాగే 1 కోటి వ్యయంతో నిర్మించిన కేవన్ఆర్ షాపింగ్ కాంప్లెక్సులు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ లాభాలు మంత్రి పొన్నం పనితీరుకి నిదర్శనం



**కరీంనగర్, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహిలల ప్రయాణ సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం, 200 కోట్ల ప్రయాణాలతో ఆర్టీసీ విజయ బాటలో కొనసాగుతోంది. మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో ప్రారంభమైన ఈ పథకం లాభాల దిశలో నడుస్తోంది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ అంబేద్కర్ ప్రాంగణంలో మహిళా కండక్టర్లను సత్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విశేషాలను వివరిస్తూ, కాలుష్యరహిత సేవల దిశగా ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశాన్ని ఆయన ప్రశంసించారు.కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బోనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వానకాలంలోనూ కరెంట్ సమస్య రానివ్వం

- మాజీ ఎమ్మెల్యే
- విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్ల కొరతను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ నేత



**తుక్కుగూడ జులై 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో.. వర్షాకాలంలోనూ విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు. తుక్కుగూడ కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కేఎల్ఆర్ ను కలిసి కరెంట్ మరియు ట్రాన్స్ఫార్మర్ల సమస్యలను వివరించారు.వెంటనే స్థానిక విద్యుత్ అధికారులతో మాట్లాడి... ఢిల్లీ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు కిచ్చెన్న.నియోజకవర్గంలో ఎక్కడా రైతులు, గృహ వినియోగదారులకు కరెంట్ సమస్య లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు. ఇప్పటికే గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తూ... ఒక్కో ఇంటికి నెలకు కనీసం రూ. వెయ్యి ఆదా చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుదాం




**రాజన్న సిరిసిల్ల, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తరువాత జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని సాధించేందుకు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బోయిన్పల్లి మండల బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్నదని వ్యాఖ్యానించారు.ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు విఫలమైన నేపథ్యంలో, గ్రామస్థాయిలో అవినీతిని ఎండగట్టేందుకు ప్రతి కార్యకర్త స్పందించాలని సూచించారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర పథకాలపై ప్రజలకు వివరాలు తెలియజేయాలన్నారు. ఎన్నికల ఆలస్యం వల్ల స్థానిక అభివృద్ధి సాధ్యమవుతోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లాకౌన్సిల్ సభ్యులు దారి నరసింహచారి, మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, బొంగోని అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీతో పేదలకు భరోసా

- మంత్రి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలోని ఎస్వైచ్ గార్డెన్స్‌లో జరిగిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 5,630 కొత్త తెల్ల రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్‌తో కలిసి పంపిణీ చేశారు.అనంతరం 1.24 లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 124 మంది లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "రేషన్ కార్డులు లేని అర్హులందరికీ ప్రభుత్వం కార్డులు అందజేస్తోంది. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహా లక్ష్మి పథకం, ఉచిత బస్ ప్రయాణం వంటి సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు కృషి చేస్తున్నాం" అని తెలిపారు.రేషన్ కార్డులు కోసం ఇప్పటికీ ఎదురుచూస్తున్న వారు మీసేవా కేంద్రాల్లో లేదా ప్రజాపాలనలో దరఖాస్తు చేయవచ్చని, అర్హత పరిశీలించిన తర్వాత వెంటనే మంజూరు చేస్తామని చెప్పారు. పేర్ల జోడింపు ప్రక్రియ వేగవంతం అయిందని, ఇక మీదట రేషన్ కార్డు లేనివారు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, ఆర్డీఓ మధు సుధన్, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాలువ శుభ్రపరిచిన మున్సిపల్ అధికారులు



గోదావరిఖని, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): లక్ష్మీనగర్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వెనుక కాలువ చెత్తతో నిండిపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాలతో ఈ రోజు నుంచి పూడిక తీత పనులు ప్రారంభమయ్యాయి. ఈ చర్యకు సహకరించిన DE రామన్, కాంట్రాక్టర్ ప్రతాప్ రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ అశోక్ లకు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సతీష్ దూళికట్ట తరపున ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా దిష్టి బొమ్మ దగ్ధం







హుజూరాబాద్, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): టీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఆయన దిష్టి బొమ్మను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు.ఫోన్ ట్యాపింగ్ అంశంపై చేసిన అనుచిత వ్యాఖ్యలు, పేదల సంక్షేమాన్ని అవమానించేలా మాట్లాడిన తీరు సిగ్గుచేటేనని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏసీపీ మహేష్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ నేతలు




కరీంనగర్, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): పోలీస్ శాఖలో ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న మహేష్ కుమార్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందడంతో, ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి కరీంనగర్ కట్టరాంపూర్ వెళ్లారు.మహేష్ కుమార్ చిత్రపటానికి నివాళులు అర్పించిన వారు, ఆయన మృతికి గల కారణాలను తెలుసుకొని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మానవత్వం, సేవా దృక్పథంతో బాధ్యతలు నిర్వహించిన మహేష్ కుమార్ మృతి పోలీస్ శాఖకు తీరనిసంతాపమని చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బత్తుల బాబు, పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, బూడిద సదాశివ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా తయారీపై సమీక్ష

## - పారదర్శకతే లక్ష్యం



కరీంనగర్, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రాబోయే ఎన్నికల నిర్వహణ సజావుగా జరగాలంటే ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా ఉండాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు.తన ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాజకీయ పార్టీలు అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్‌గా నమోదు చేయించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ప్రచురించిన ఓటరు జాబితాలో మెర్జింగ్, మ్యాపింగ్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓట్ల అక్రమ కలిపివేతలపై పార్టీల సూచనలు స్వీకరించి, ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నేత మడుగు మోహన్, బీఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ నుంచి నాంపల్లి శ్రీనివాస్, సీపీఐ నేత వాసుదేవ్ రెడ్డి, టిడిపి నుండి కళ్యాణపు ఆగయ్య, బీఎస్పీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

## ❐ అధ్యక్షుడిగా సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ బాధ్యతలు స్వీకరణ





వేములవాడ, జులై 25బీనీలగిరి ఎక్స్ ప్రెస్): మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మరియు కార్యవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం వేములవాడ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా మున్నూరు కాపు సోదరులు హాజరయ్యారు. సికింద్రాబాద్ లోని శ్రీ రాజ రాజేశ్వరి కన్వెన్షన్ నుంచి వంద వాహనాల తో ర్యాలీ గా ప్రారంభమై శామీర్పేట కు చేరుకునే వరకు వందల వాహనాలతో మున్నూరు కాపు కుల బంధువులు మేడ్చల్ నియోజకవర్గ కో - ఆర్డినేటర్ మామిండ్ల శ్రీనివాస్ మరియు శామీర్ పేట్ మండల కమిటీ అధ్యక్షుడు చాట్లపల్లి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో పుటం పురుషోత్తం రావు పటేల్ కు బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. అక్కడి శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్గ మధ్యలో ప్రజ్ఞాపూర్, సిద్ధిపేట, సిరిసిల్ల తదితర ప్రాంతాల్లో మున్నూరు కాపు సోదరులు ఎక్కడికక్కడ పుటం పురుషోత్తం రావుకు మరియు కార్యవర్గానికి స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి బాణా సంచా కాల్చి జై మున్నూరు కాపు, జై జై మున్నూరు కాపు అంటూ నినాదాలు ఇచ్చారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వరి గార్డెన్స్ లో జరిగిన ప్రమాణ స్వీకారం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో అపెక్స్ కౌన్సిల్ సభ్యులు మీసాల చంద్రయ్య తదితర కుల పెద్దల సమక్షంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్కింగ్ ప్రెసిడెంట్ లు చల్లా హరి శంకర్, బుక్క వేణుగోపాల్, మహిళా స్టేట్ ప్రెసిడెంట్ బండి పద్మ, కోశాధికారి కంచి సత్యనారాయణ మరియు రాష్ట్ర కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసిన వాళ్లు ఉన్నారు. వేములవాడ మున్నూరు కాపు కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిద్దిపేట, సిరిసిల్ల, వేములవాడ, కరీంనగర్ మున్నూరు కాపు శాఖల ఆధ్వర్యంలో తెలంగాణ నలుమూలల నుంచి వేలాదిగా మున్నూరు కాపులు అంచనాలకు మించి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారు.

# ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

## ❐ నిబంధనలు అతిక్రమిస్తే చేస్తే చర్యలు తప్పవు



కరీంనగర్, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): జిల్లాలో ఎరువుల వినియోగంపై పరిశీలనలో భాగంగా రాష్ట్ర స్థాయి ఎరువుల పరిశీలకులు ఎస్వీ ప్రసాద్ జిల్లాకు చేరుకుని పలు గ్రామాల్లోని రైతు డిపోలు, సీఎస్సీలను సందర్శించారు.ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్లు, నిల్వలు పరిశీలించిన ఆయన, కృత్రిమ కొరత సృష్టించినా, సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్‌మార్కెట్‌కు తరలించినా కఠిన చర్యలు తప్పవన్నారు.దుకాణాల్లో స్టాక్ బోర్డు ఏర్పాటు, రైతులకు ఇచ్చే పరిమాణాల నమోదు తప్పనిసరి అని సూచించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, సహకార అధికారి రామానుజాచార్యులు, సంచాలకులు శ్రీధర్, మండల వ్యవసాయాధికారి సురేందర్ పాల్గొన్నారు.

# అనుమతి లేని జూనియర్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి




కరీంనగర్, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): జిల్లాలో అనుమతి లేకుండా నిర్వహించబడుతున్న జూనియర్ కళాశాలలపై విచారణ జరిపి గుర్తింపు రద్దు చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ డిఐఈఓ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేసింది.ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి అల్లెపు అభిలాష్ మాట్లాడుతూ, అనధికార కళాశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజుల పేరుతో దోపిడీకి పాల్పడుతున్నాయని, బాధ్యతాయుతంగా స్పందించి చీటింగ్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మసీదుల అభివృద్ధి కోసం మంత్రిని కలిసిన షేక్ మమ్మద్

మెట్ పల్లి జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): మెట్ పల్లి పట్టణంలోని మసీదుల అభివృద్ధి గురించి జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి విన్నవించినట్లు మాజీ ఏఎంసి డైరెక్టర్ షేక్ మమ్మద్ తెలిపారు. షేక్ మహ్మద్ విలేకరులతో మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణంలోని మసీదులు అభివృద్ధికై జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి మసీదులలో ఉన్న సమస్యలను,మసీదుల అభివృద్ధి గురించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి మసీదుల అభివృద్ధికై తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని మెట్ పల్లి పట్టణానికి చెందిన మాజీ ఏఎంసి డైరెక్టర్ షేక్ మమ్మద్ తెలిపారు.

# శ్రావణ శుక్రవారం సందర్భంగా మహాశక్తి దేవాలయంలో భక్తుల సందడి





కరీంనగర్, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా కరీంనగర్ చైతన్యపురిలోని శ్రీ మహాశక్తి దేవాలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. మహిళ భక్తులు అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పించి, సాయంత్రం నిర్వహించిన సామూహిక కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు.ముగ్గురు శక్తిస్వరూపిణుల ఆరాధన ద్వారా కుటుంబానికి ఐశ్వర్యం, సౌభాగ్యం కలుగుతుందని విశ్వసించిన భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది. ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు వనపర్తి కి రాక



వనపర్తి,జులై 62(: నీలగిరి ఎక్స్ ప్రెస్ న్యూస్ ) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రారావు ఈనెల 27 ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రానికి రానున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మున్నూరు రవీందర్ చెప్పారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పత్రికల సమావేశంలో వారు మాట్లాడారు. రామచంద్రారావు ఆదివారం గద్వాల నుండి పెబ్బేరు మీదుగా వనపర్తి జిల్లా కేంద్రానికి చేరుకుంటారని ఈ సందర్భంగా మర్రికుంట నుండి పట్టణంలోభారీ ర్యాలీ నిర్వహించి అనంతరం లక్ష్మి కృష్ణ గార్డెన్లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతారని తెలిపారు. ఈ సమావేశం నకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల బిజెపి కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు రామన్ గౌడ్, శ్రీశైలం, బండారు కుమారస్వామి, పెద్దిరాజు పాల్గొన్నారు.

# మనకు హైబ్రిడ్ వారియర్స్ అవసరం..

### ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు..!



**న్యూఢిల్లీ, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆపరేషన్ సిందూర్‌పై చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుందన్నారు. దేశ సైనిక సంసిద్ధత విషయంలో మన సన్నద్ధత స్థాయి చాలా ఎక్కువగా ఉండాలన్నారు. మనం 24 గంటలు.. 365 రోజులు సిద్ధంగా ఉండేలా సన్నాహాలు ఉండాలన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన రక్షణ సదస్సులో సీడీఎస్ జనరల్ చౌహాన్ మాట్లాడారు. యుద్ధ పరిస్థితుల్లో భవిష్యత్‌లో ఒక సైనికుడు సమాచారం, సాంకేతికతతో పాటు యోధుడిలాంటి పోరాట నైపుణ్యాలను కలిగి ఉండాలని పేర్కొన్నారు. సైన్యం 'శాస్త్ర' (యుద్ధం), శాస్త్ర' (నాలెడ్జ్) రెండింటినీ నేర్చుకోవడం అవసరమన్నారు. మారుతున్న ఆధునిక యుద్ధ వ్యూహాలపై సైతం ఆయన స్పందించారు. నేటి యుద్ధాలు సంప్రదాయ సరిహద్దులకే పరిమితం కాదని.. సాంకేతికంగా చాలా సంక్లిష్టంగా మారాయన్నారు. దీన్ని మూడో సైనిక విప్లవంగా అభివర్ణించారు. నేటి యుద్ధం ఇకపై తుపాకులు, ట్యాంకులకే పరిమితం కాదని అన్నారు. మూడు స్థాయిల యుద్ధాల్లో ప్రావీణ్యం అవసరం పేర్కొన్నారు. భూమి, నీరు, గాలితో పాటు సైబర్ వంటి కొత్త యుద్ధ భూమిలో సమర్థవంతంగా ఉండాలన్నారు. డ్రోన్, సైబర్, నరేటివ్ వార్, కంజెక్టివ్ వార్ ఫేర్, అంతరిక్షంతో అనుసంధానమైన యుగంగా పేర్కొన్నారు. 'కన్వర్జెన్స్ వార్‌ఫేర్'పై స్పందిస్తూ.. కన్వర్జెన్స్ వార్‌ఫేర్ అనే పదాన్ని ఉపయోగిస్తూ.. నేడు కైనటిక్, నాన్-కైనటిక్ (సాంప్రదాయ-డిజిటల్) యుద్ధాలు ఒకదానితో ఒకటి విలీనం అవుతున్నాయని అన్నారు. మొదటి, రెండవతరం యుద్ధాలు.. నేడు మూడో తరం సైబర్, ఏఐ ఆధారిత యుద్ధాలతో విలీనమయ్యాయన్నారు. 'హైబ్రిడ్ వారియర్' భావన భవిష్యత్తులో మనకు సరిహద్దులో పోరాడగల, ఎడారిలో వ్యూహాన్ని రూపొందించగల, నగరాల్లో తిరుగుబాటు నిరోధక కార్యకలాపాలను నిర్వహించగల, డ్రోన్‌లను అడ్డుకునేలా, సైబర్ దాడులకు ప్రతిస్పందించగల 'హైబ్రిడ్ వారియర్' అవసరమని సీడీఎస్ అన్నారు. ఇప్పుడు మనకు మూడు రకాల యోధులు అవసరమని జనరల్ చౌహాన్ తెలిపారు. టెక్ వారియర్స్, ఇన్ఫో వారియర్స్, స్కాలర్ వారియర్స్ అవసరమన్నారు. రాబోయే యుద్ధాల్లో ఈ మూడు రకాల పాత్రల్లో పని చేసే నైపుణం ఉండడం తప్పనిసరని.. ఇది ఆధునిక యుద్ధానికి కొత్త నిర్వచనంగా పేర్కొన్నారు.

# బంగ్లాలో తాలిబన్ తరహా పాలన..!

## మహిళల దుస్తువులపై ఆంక్షలు..!



**న్యూఢిల్లీ, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం మరోసారి వివాదంలో చిక్కుకున్నది. తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహ్మద్ యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వం మహిళలు ధరించే దుస్తులపై ఆంక్షలు విధించింది. అదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు నిరసనలు చేపట్టకుండా నిషేధం విధిస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది. యూనస్ తాలిబన్ పాలన తరహా ఆదేశాలపై మండిపడుతున్నారు. బంగ్లాదేశ్ బ్యాంక్ (Central Bank) మహిళా ఉద్యోగులు కురచ దుస్తులు, స్లీవ్ లెస్, లెగ్గింగ్స్ ధరించి రాకుండా ఆదేశాలు జారీ చేసింది. చీరలు, సల్వార్ కమీజ్ సహా ఒళ్లంతా కప్పి ఉండేలా దుస్తులు ధరించాలని ఆదేశించింది. మహిళలు హెడ్‌స్కార్ఫ్, హిజాబ్ ధరించాలని, ఫార్మల్ షూస్, శాండల్స్ ఉపయోగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో పురుష ఉద్యోగులు జీన్స్, చినో ట్రౌజర్స్ ధరించకుండా బ్యాన్ విధించింది. డ్రెస్‌కోడ్ పాటించకుండా ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్ టీమ్ హెచ్చరించింది. ఈ ఆంక్షలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలు వెల్లువెత్తాయి. పౌరులు, జర్నలిస్టులు సోషల్ వేదికగా తాత్కాలిక ప్రభుత్వంపై మండిపడుతున్నారు. నియంత పాలనగా పలువురు విమర్శించగా.. మరికొందరు ఆఫ్ఘన్‌లోని తాలిబన్ పాలనత పోల్చారు. మరికొందరు మహ్మద్ యూనస్ పాలన కొత్త తాలిబాన్ యుగం అంటూ ఓ యూజర్ విమర్శించారు. పెద్ద ఎత్తున విమర్శల నేపథ్యంలో సెంట్రల్ బ్యాంక్ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. గత నెలలో ఒక ఇస్లామిక్ సంస్థ ఒక విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించి.. వారిని హిజాబ్ వ్యతిరేకులుగా ముద్రవేసింది. మరో ఇస్లామిక్ సంస్థ జమాత్-చార్ మోనై, బంగ్లాదేశ్‌ను ఆఫ్ఘనిస్తాన్ లాగా షరియా అనుకూల దేశంగా మార్చాలని పిలుపునిచ్చింది.

# భారీ వర్షాలకు పాకిస్థాన్ అతలాకుతలం..

### -266 మంది మృతి



**న్యూఢిల్లీ, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పొరుగు దేశం పాకిస్థాన్ ను భారీ వర్షాలు ముంచెత్తాయి. కుండపోత వర్షాలకు వరదలు సంభవించాయి. రుతుపవనాల ప్రభావంతో నెల రోజులుగా కురుస్తున్న ఈ వర్షాలకు 200 మందికిపైగా మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. వర్ష బీభత్సానికి రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. వందలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. దేశవ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయింది. పాక్ విపత్తు నిర్వహణ సంస్థ పంచుకున్న డేటా ప్రకారం.. జూన్ 26 నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు 266 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 126 మంది పిల్లలు ఉన్నారు. పంజాబ్‌లో అత్యధికంగా 144 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత ఖైబర్ పఖ్తుంఖ్వాలో 63 మంది, సింధ్‌లో 25 మంది, బలూచిస్థాన్‌లో 16 మంది, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 10 మంది, ఇస్లామాబాద్‌లో ఎనిమిది మంది మరణించారు. ఇక ఈ వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో దేశ వ్యాప్తంగా 628 మంది గాయపడ్డారు. అందులో పంజాబ్‌లో 488, ఖైబర్ పఖ్తుంఖ్వాలో 69, సింధ్‌లో 40, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 18, బలూచిస్థాన్‌లో నలుగురు, ఇస్లామాబాద్‌లో ముగ్గురు గాయపడ్డారు. ఈ భారీ వర్షాలు, ఆకస్మిక వరదల కారణంగా భారీగా ఆస్తి నష్టం సంభవించింది. గత 24 గంటల్లో 246 ఇళ్లు దెబ్బతిన్నాయి. రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి 1,250కిపైగా ఇళ్లు దెబ్బతిన్నాయి. 366 పశువులు మృత్యువాతపడ్డాయి. పంజాబ్‌లో గవర్నర్ సర్దార్ సలీం హైదర్ వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని అంచనా వేశారు. పలు ప్రధాన నదుల్లో నీటి మట్టం ప్రమాదకరస్థాయికి మించి పెరిగింది. మరోవైపు హరిపూర్‌లోని ఖాన్‌పూర్ తహసీల్‌లో కొండచరియలు విరిగిపడటం వల్ల అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

### వృద్ధ తల్లిదండ్రుల బాగోగులు చూసుకునేందుకు 30 రోజుల సెలవులు..!



**న్యూఢిల్లీ, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు శుభవార్త చెప్పింది. సంవత్సరంలో 30 రోజులు అదనంగా సెలవులు తీసుకోవచ్చని చెప్పింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి డాక్ట్ జితేంద్ర సింగ్ రాజ్యసభలో ప్రకటించారు. ఉద్యోగులు ఆయా సెలవులను తమ వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకోవచ్చన్నారు. ఇందులో 20 రోజుల హాఫ్ పే లీవ్, ఎనిమిది రోజుల క్యాజువల్ లీవ్, 2 రోజుల పరిమిత సెలవులు ఉన్నాయి. రాజ్యసభలో ఎంపీ సుమిత్రా బాల్మిక్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. కేంద్ర సహాయమంత్రి జితేంద్ర సింగ్ సమాధానం ఇచ్చారు. సర్వీస్ రూల్స్ ప్రకారం.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 30 రోజులు సెలవు తీసుకునేందుకు అర్హులని.. ఈ సెలవులను వృద్ధ తల్లిదండ్రులను చూసుకునేందుకు, ఇతర వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించవచ్చన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ వృద్ధ తల్లిదండ్రులను చూసుకునేందుకు.. ఈ కారణంతో సెలవు తీసుకునేందుకు ఏమైనా అవకాశాలున్నాయా? అని ఎంపీ సుమిత్రా బాల్మిక్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ నిబంధనలు, 1972 ప్రకారం.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగికి 30 రోజుల సెలవుల్లో 20 రోజులు హాఫ్ పే లీవ్స్, 8 రోజుల క్యాజువల్ లీవ్స్, 2 రోజుల పరిమిత సెలవులతో పాటు ఇతర అర్హత గల సెలవులు ఉంటాయి. ఆయా సెలవులను ఉద్యోగులు తమ వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవడం తదితర వ్యక్తిగత కారణాల కోసం తీసుకోవచ్చని కేంద్రమంత్రి తెలిపారు. సదరు ఉద్యోగి సెలవులు ఎందుకు పెట్టారని అడిగితే వృద్ధులైన తల్లిదండ్రులను చూసుకునేందుకని స్పష్టంగా పేర్కొనవచ్చు. అయితే, ఇవేమీ కొత్తగా ఇచ్చే సెలవులేమి కాకపోయినా.. వృద్ధ తల్లిదండ్రులను చూసుకునేందుకు సైతం సెలవులు తీసుకునే అవకాశం ఉందని చెప్పడం కొత్త విషయం.

## మహిళా సంక్షేమానికి మన్ననీయ వేదిక



**కరీంనగర్, జూలై 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వావిలాలపల్లి 3 అంగన్వాడీ కేంద్రంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభను నిర్వహించారు. సీడీపీవో సబిత మాట్లాడుతూ, ప్రతి గర్భిణీ, బాలింత, మహిళా శుక్రవారం సభలో హాజరై తమ సమస్యలను విన్నవించుకోవాలని సూచించారు. పలు అంశాలపై చర్చ జరగడం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ఘడిఎంహెచ్ఓ వెంకట రమణ మాట్లాడుతూ, "ఆరోగ్య మహిళా" కార్యక్రమంలో 50 రకాల ఉచిత వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంపా శ్రీవాణి, హెడ్ మాస్టర్ జ్యోతి లక్ష్మి, డీసీపీవో పర్వీన్, ఇమ్రాన్ ఖాన్, సూపర్వైజర్ రాజమణి, బీసీ సతీష్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే (ఐజేయు) వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరసింహ రాజ్..



**వనపర్తి, జూలై 25(నీలగిరి ఎక్స్ ప్రెస్):** టియుడబ్ల్యూజే(ఐజేయు) ఎలక్ట్రానిక్ మీడియా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరసింహారాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన తృతీయ మహాసభలో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్, సీనియర్ జర్నలిస్ట్, ఐజేయు జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి ల నేతృత్వంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నరసింహ రాజ్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## 'మోదీ గిఫ్ట్' - హుస్నాబాద్‌లో సైకిళ్ల పంపిణీ ప్రారంభం



**హుస్నాబాద్, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించే 'మోదీ గిఫ్ట్' కార్యక్రమం రేపటి నుండి హుస్నాబాద్‌లో ప్రారంభం కానుంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 11 గంటలకు సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, విద్యాశాఖ అధికారులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం వెనుక ఉన్న స్ఫూర్తి - నందన్ బామినిలోని రాంచరణ్ అనే బాలుడు. పాదయాత్రలో బండి సంజయ్ అతనిని కలిసినప్పుడు, "సైకిల్ ఉంటే స్కూల్‌కు వెళతాను" అన్న మాట ఆయన మనసును తాకింది. అదే ఆలోచనతో సీఎస్సార్ ఫండ్స్ ద్వారా 20 వేల సైకిళ్లను కొనుగోలు చేసి, విద్యార్థులకు అందజేస్తున్నారు.

## "హామీల వెనక మోసం

### - కాంగ్రెస్ అసలుద్దేశం బయటపడింది!"




**కరీంనగర్, జూలై 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** "ఆరు గ్యారంటీలు, 420 హామీలు" అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని బీజేపీ జిల్లా కార్యదర్శి ఉప్పు రామకృష్ణ విమర్శించారు. కొత్తపల్లి రూరల్ మండల బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ చేస్తున్న మోసపు రాజకీయాలను గుదబట్టించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప, మిగతా హామీలన్నీ నామమాత్రంగా మారిపోయాయని ఆరోపించారు. రైతు రుణమాఫీ, పింఛన్లు, నిరుద్యోగ భృతి వంటి హామీలు అధికార మదంలో కోల్పోయాయని, దరఖాస్తుల పేరుతో ప్రజల చేతులు కట్టేసిన విధానం నిరుత్సాహకరమని చెప్పారు. బీసీలకు 42% రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు 10% వర్తించేలా పథకాలను రూపొందించడం అన్యాయమని అన్నారు. జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ సర్కార్‌కు తగిన తీర్పు ఇవ్వనున్నారని, కాషాయ జెండా ఎగరేసేలా బీజేపీ సిద్ధంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కొనసాగుతున్నదని, ప్రజలు మోదీ పాలనపై నమ్మకాన్ని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంట తిరుపతి, జవ్వాజీ రమేష్, కడార్ల రతన్ కుమార్, వేముల అనిల్ కుమార్, కోమటిరెడ్డి అంజన్ కుమార్, సోమినేని కరుణాకర్, గుడిసెల రంజిత్, పోర్తి అనిల్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఉద్యోగులకు షాక్ ఇవ్వనున్న ఇంటెల్..

### త్వరలో 25 వేల మంది తొలగింపు..!




**న్యూఢిల్లీ, జూలై 25**

ప్రముఖ చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ గత కొన్ని రోజులుగా తీవ్ర ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ ఏడాది మార్చిలో ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్-బు టాన్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో సంస్థ భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతోంది. ఇందులో భాగంగానే పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తోంది. ఇంటెల్ తాజాగా భారీగా ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.ది న్యూయార్క్ టైమ్స్ రిపోర్ట్ ప్రకారం.. సంస్థ త్వరలోనే 25,000 మందికిపైగా ఉద్యోగులను తొలగించనుంది. ప్రస్తుతం 1,08,900 మంది ఉద్యోగులున్న ఈ సంస్థ.. 2025 చివరి నాటికి ఉద్యోగుల సంఖ్యను 75,000కి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇంటెల్ ఇప్పటికే సుమారు 15 శాతం అంటే సుమారు 15,000 ఉద్యోగాలను తగ్గించింది. గతేడాది 15 వేలకంటే ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించింది. ఈ ఉద్యోగ కోతలు లేఆఫ్‌లు, సహజ విరమణలు, ఇతర చర్యల ద్వారా జరుగుతాయని నివేదిక వెల్లడించింది.2025 రెండో త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను విడుదల చేస్తూ ఇంటెల్ ఉద్యోగుల తొలగింపును ధృవీకరించింది. పునర్నిర్మాణ ఖర్చులతో సహా కంపెనీ 2.9 బిలియన్ డాలర్ల నష్టాన్ని నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో ఆదాయం 12.9 బిలియన్ డాలర్ల వద్ద స్థిరంగా ఉంది. ప్రస్తుత త్రైమాసికంలో సంస్థ ఆదాయం 12.6 బిలియన్ డాలర్ల నుంచి 13.6 బిలియన్ డాలర్ల మధ్య ఉంటుందని అంచనా వేస్తోంది.ఇంటెల్ సీఈవో లిప్-బు టాన్ ఉద్యోగులకు రాసిన లేఖలో సంస్థ ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను ప్రస్తావించారు. గత కొన్ని నెలలుగా పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నాయన్నారు. సంస్థను క్రమబద్ధీకరించడానికి, సామర్థ్యాన్ని పెంచడానికి, ప్రతి స్థాయిలో జవాబుదారీతనం పెంచడానికి కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## మరింత తగ్గిన పుత్తడి.. తులం ధరపై రూ.500 డౌన్

**న్యూఢిల్లీ, జూలై 25**

బంగారం ధరలు వరుసగా రెండో రోజు తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం నుంచి ఈక్విటీలకు మళ్లించడంతో వీటి ధరలు భారీగా పడిపోయాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో శుక్రవారం తులం ధర రూ.500 తగ్గి రూ.99,120కి చేరుకున్నట్టు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది.దీంతోపాటు 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధరకూడా అంతే స్థాయిలో తగ్గి రూ.98,750కి పరిమితమైంది. ప్రతీకార సుంకాల విధింపు మరింత సరళతరం కావడం, అమెరికా కరెన్సీ డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతో బంగారానికి గిరాకీ తగ్గిందని, దీంతో ధరలు తగ్గుముఖం పట్టాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు.దీంతోపాటు 99.5



శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధరకూడా అంతే స్థాయిలో తగ్గి రూ.98,750కి పరిమితమైంది. ప్రతీకార సుంకాల విధింపు మరింత సరళతరం కావడం, అమెరికా కరెన్సీ డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతో బంగారానికి గిరాకీ తగ్గిందని, దీంతో ధరలు తగ్గుముఖం పట్టాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు.

## మహీంద్రా సరికొత్త మాడల్.. ప్రారంభ ధర రూ.8.94 లక్షలు


**హైదరాబాద్, జూలై 25**

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా..రాష్ట్ర మార్కెట్లోకి ఎక్స్‌యూవీ 3ఎక్స్‌వో రెవేక్స్ మాడల్‌ను విడుదల చేసింది. మూడు రకాల్లో లభించనున్న ఈ కారు రూ.8.94 లక్షల నుంచి రూ.12.99 లక్షల గరిష్ఠ ధరల్లో లభించనున్నది.పది లక్షల లోపు ధర కలిగిన ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీని మరింత తీవ్రతరం చేయాలనే ఉద్దేశంతో సంస్థ ఈ నూతన మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. 26 ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 4 స్పీకర్లు, 35 స్టాండర్డ్ ఫీచర్లు, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, సింగిల్-పాన్ సన్‌రూఫ్, రీమోట్ కీలెస్ ఎంట్రీ వంటి ఫీచర్స్‌తో తయారు చేసింది.



## అన్‌స్టాపబుల్ రూట్.. వెటరన్ ఆల్‌రౌండర్ రికార్డు కనుమరుగు..!

: ప్రపంచంలోనే అత్యుత్తమ టెస్టు బ్యాటర్లలో ఒకడైన జో రూట్ రికార్డుల పర్వాన్ని లిఖిస్తున్నాడు. ఇంగ్లండ్ తరఫున అత్యధిక శతకాల వీరుడిగా చరిత్ర సృష్టించిన ఈ స్టార్ ప్లేయర్ మరో మైలురాయిని అధిగమించాడు. స్వదేశంలో భారత్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో పరుగుల వరద పారిస్తున్న రూట్.. జాక్వెస్ కలిస్ ను దాటేశాడు. మాంచెస్టర్ టెస్టులో మూడో రోజు 32 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అతడీ ఘనత సాధించాడు. దక్షిణాఫ్రికా వెటరన్ 13,289 రన్స్‌తో మూడో స్థానంలో ఉండగా.. రూట్ అతడిని అధిగమించాడు.ప్రస్తుతం ఇంగ్లండ్ మాజీ సారథి టాప్ -3లో కొనసాగుతున్నాడు. అతడి కంటే ముందు సచిన్ టెండూల్కర్(15,921), రికీ పాంటింగ్(13,378)లు ఉన్నారంతే. రూట్ ఇదే తీరుగా చెలరేగితే పాంటింగ్‌ను దాటేసి టాప్ 2గా నిలవడం ఖాయం. తొలిసారి నిర్వహిస్తున్న అండర్సన్



టెండూల్కర్ ట్రోఫీలో రూట్ శతకాలతో రెచ్చిపోయాడు. లార్డ్స్ మైదానంలో భారత్‌పై సూపర్ సెంచరీతో జట్టును ఆదుకున్న రూట్ కెరియర్లో 37వ సారి మూడంకెల స్కోర్ అందుకున్నాడు. తనకు అచ్చొచ్చిన వేదికపై మరెవరికీ సాధ్యం కాని రికార్డును పట్టేశాడు రూట్. ఇక టీమిండియాపై అత్యధిక పర్యాయాలు వంద కొట్టిన రెండో ఆటగాడిగా చరిత్ర సృష్టించాడీ ఇంగ్లండ్ మాజీ సారథి.లార్డ్స్‌లో కీలక ఇన్నింగ్స్‌తో శతకం బాది జట్టును పటిష్ట స్థితిలో నిలిపిన రూట్ ఒకే మైదానంలో అత్యధిక సెంచరీల వీరుల క్లబ్‌లో చేరాడు. అతడికి ఈ మైదానంలో ఇది ఎనిమిదో సెంచరీ కాగా.. శ్రీలంక వెటరన్ మహేల జయవర్ధనే కొలంబో మైదానంలో ఏకంగా 11 సెంచరీలతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.ఈ జాబితాలో లెజెండ్ డాన్ బ్రాడ్‌మన్ మెల్‌బోర్న్ గ్రౌండ్‌లో 9 సార్లు శతకం బాదాడు. దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ జాక్వెస్ కలిస్ కేప్ టౌన్‌లో రికార్డు స్థాయిలో 9 పర్యాయాలు మూడంకెల స్కోర్ అందుకున్నాడు. కుమార సంగక్కర (శ్రీలంక) తమ దేశంలోని కొలంబో స్టేడియంలో 8 సెంచరీలతో రికార్డు నెలకొల్పాడు. ఇండియా అంటే చాలు పూనకం వచ్చినట్టు ఆడే రూట్ 11 సెంచరీలతో ఆస్ట్రేలియా వెటరన్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ సరసన చేరాడు. వెస్టిండీస్ దిగ్గజం వివ్ రిచర్డ్స్, గ్యార్‌ఫీల్డ్ సోబర్స్ తలా 8 శతకాలు బాదారు.

## టీమిండియా మాజీ కోచ్‌నే నమ్ముకున్న వారియర్స్.. టైటిల్ కల నెరవేరుస్తాడా..?

భారత పురుషుల జట్టు మాజీ సహాయక కోచ్ అభిషేక్ నాయర్ మళ్లీ బిజీ అయ్యాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ మూడో టైటిల్ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయర్.. ఈసారి అమ్మాయిలకు శిక్షణ ఇవ్వనున్నాడు. మహిళల ప్రీమియర్ లీగ్ ఫ్రాంచైజీ యూపీ వారియర్స్ జట్టుకు హెడ్‌కోచ్‌గా నాయర్ నియమితులయ్యాడు. ఆ జట్టుకు మూడు సీజన్లు కోచింగ్ ఇచ్చిన జాన్ లెవిస్ స్థానంలో నాయర్‌ను తీసుకున్నట్టు శుక్రవారం యూపీ యాజమాన్యం ఎక్స్ వేదికగా వెల్లడించింది.ఐపీఎల్‌లో కోల్‌కతాకు ఆపై భారత జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా సేవలందించిన నాయర్ తమ జట్టు టైటిల్ కలను సాకారం చేస్తాడని యూపీ యాజమాన్యం నమ్ముతోంది. 'యూపీ వారియర్స్‌తో రెండేళ్ల క్రితం పని చేశాను. బెంగళూరు ఆ జట్టు ప్లేయర్లకు మెలకువలు చెప్పాను. కానీ, ఈసారి హెడ్‌కోచ్‌గా పెద్ద బాధ్యత అప్పగించారు. మహిళల క్రికెట్ అభివృద్ధికి




డబ్ల్యూపీఎల్ చక్కని వేదిక. నాలుగో సీజన్‌లో యూపీ స్క్వాడ్ ప్రతిభావంతులతో నిండేలా చూస్తాను. ఇప్పటికే ఆ జట్టు పటిష్టంగానే ఉంది' అని నాయర్ వెల్లడించాడు. నిరుడు గౌతం గంభీర్ బృందంలో ఒకడిగా టీమిండియాకు అసిస్టెంట్ కోచ్‌గా ఎంపికైన నాయర్‌పై అనుకోకుండా వేటు పడింది. దాంతో.. అతడిని కోల్‌కతా రా రామ్మంటూ ఆహ్వానించింది. అయితే.. 18వ సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కోల్‌కతా తీవ్రంగా నిరాశపరిచిన విషయం తెలిసిందే.

**తొమ్మిదింట మాత్రమే..**

మహిళల ప్రీమియర్ లీగ్ తొలి సీజన్ నుంచి బరిలోకి దిగుతున్న ఐదు జట్లలో యూపీ వారియర్స్ ఒకటి. ఆరంభ ఎడిషన్‌లో కోచ్ జాన్ లెవిస్ మార్గనిర్దేశనంలో యూపీ ప్లే ఆఫ్స్ వరకూ వెళ్లింది. అయితే.. నాకౌట్ పోరు ముంబై ఇండియన్స్ చేతిలో ఓడి ఇంటిదారి పట్టింది. నిరుడు జరిగిన టోర్నీలో యూపీ మూడు విక్టరీలతో నాలుగో స్థానంలో నిలిచింది.మొత్తంగా డబ్ల్యూపీఎల్‌లో ఆ జట్టు 25 మ్యాచుల్లో తొమ్మిదింట మాత్రమే గెలుపొందింది. ఈసారి మాత్రం ఛాంపియన్‌గా నిలిచేందుకు యూపీ పక్కాగా సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే టాలెంట్ స్కౌట్‌గా, వ్యూహకర్తగా అనుభవమున్న అభిషేక్‌ను ప్రధాన కోచ్‌గా నియమించింది యూపీ మేనేజ్‌మెంట్.

# స్పోర్ట్స్

## క్రికెటర్ యశ్ దయాల్‌పై పోక్సో కేసు

### మైనర్ బాలికపై అత్యాచారం..




**జైపూర్:**

ఐపీఎల్ క్రికెటర్ యశ్ దయాల్ పై మరో లైంగిక వేధింపుల కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే ఆ ఆర్సీబీ బౌలర్‌పై యూపీలో ఓ కేసు ఉన్న విషయం తెలిసిందే. జైపూర్‌లోని సంగనీర్ పోలీస్ స్టేషన్‌లో యశ్ దయాల్‌పై కేసు బుక్ అయినట్లు ఓ ఎఫ్ఐఆర్ ద్వారా తెలిసింది. రెండేళ్లుగా ఆ మైనర్ బాలికను రేప్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. క్రికెట్ కెరీర్ కల్పిస్తానని చెప్పి 17 ఏళ్ల అమ్మాయిని యశ్ దయాల్ లైంగికంగా వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సితాపురలోని ఓ హొటల్‌కు ఆ బాలికను రమ్మని లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో పోలీసులు అతనిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.ఇటీవలే అలహాబాద్ హైకోర్టు దయాల్‌కు రక్షణ కల్పించిన విషయం తెలిసిందే. ఓ మహిళను రేప్ చేసిన కేసులో అతన్ని అరెస్టు చేయరాదు అని ఇటీవల అలహాబాద్ హైకోర్టు తీర్పును ఇచ్చింది. జస్టిస్ సిద్ధార్థ వర్మ, అనిల్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఆ ఆదేశాలు జారీ చేసింది. అరెస్టుపై స్టే విధించాలని దయాల్ పెట్టుకున్న పిటీషన్‌కు ధర్మాసనం స్పందించింది. 27 ఏళ్ల ఆర్సీబీ క్రికెటర్ దయాల్‌పై జూలై 6వ తేదీన కేసు నమోదు చేశారు. ఘజియాబాద్ జిల్లాలోని ఇందిరాపురం పోలీసు స్టేషన్‌లో ఆ కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని 69వ సెక్షన్(మాటలతో మోసం చేసి, లైంగికంగా వాడుకోవడం) కింద కేసు బుక్ చేశారు.